www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
11 సెప్టెంబరు 2023
సంపుటి:1 సంచిక:249

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లిశంకర్**

సబ్బండవర్గాల ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు.

2



## కాలనీలలో మెరుగైన మౌలిక వసతులు

పటాన్ చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

3



## ఒకసారి అవకాశం ఇవ్వండి

- ఎల్లప్పుడూ రుణపడి ఉంటా
- శేరిలింగంపల్లి ప్రజలను గుండెల్లో పెట్టి చూసుకుంటా
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్.

4





# తెలంగాణ ధీర వనిత చాకలి ఐలమ్మ

### త్వరలో పటాన్ చెరులో ఐలమ్మ కాంస్య విగ్రహం ఆవిష్కరణ

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు-విశాలభారతి**

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, అదే స్ఫూర్తితో పటాన్ చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని పురస్కరించుకొని.. పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే జీఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు గతంలోనే శంకుస్థాపన చేయడం జరిగింది తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు. మహనీయుల పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేయ చెప్పాలన్న ఉద్దేశంతో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## యాదవ సంఘం భవనం నిర్మాణానికి శంకుస్థాపన

**పటాన్ చెరువిశాలభారతి :** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సోమేశ్వర దేవాలయంలో నూతనంగా నిర్మించనున్న యాదవ సంఘం భవనం నిర్మాణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, పరమేష్ యాదవ్, గోవింద్, పృథ్వీరాజ్, యాదవ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**కాంగ్రెస్ జాతీయ సోషల్ మీడియా ఇంచార్జ్ మను జైన్**

2



## అభివృద్ధి పనులకు సహకారం

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో జరిగే అభివృద్ధి పనులకు తనవంతు సహకారం ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. 19వ వార్డు పరిధి ఆపిల్ ఎవెన్యూ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను స్థానిక కౌన్సిలర్



# ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి
# ప్రతీక చాకలి ఐలమ్మ

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లిశంకర్**

**షాద్ నగర్,విశాలభారతి:** సబ్బండవర్గాల ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తెలంగాణ వీర వనిత, ధైర్యశాలి చాకలి(చిట్యాల) ఐలమ్మ ఆనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులను ఎదుర్కొన్నదని అన్నారు. నిజాం పాలన, విస్నూరు దేశ్ ముఖ్ కి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలైన ఐలమ్మ.. రాయపర్తి మండలం కిష్ట పురంలో 1895, సెప్టెంబర్ 26న జన్మించిందని, పాలకుర్తి కి చెందిన చిట్యాల నర్సయ్య తో పెండ్లి జరిగిందని వారికి ఐదుగురు కొడుకులు, ఇద్దరు బిడ్డల సంతానమని తెలిపారు. చాకలి ఐలమ్మ కులవృత్తి జీవనాధారంగా బతికిందని అలాగే, మల్లంపల్లి కొండలరావుకు చెందిన పాలకుర్తిలోని భూమిని కౌలుకి తీసుకొని నాలుగు ఎకరాలు పంట పండించిందని అన్నారు. అయితే, ఆ సమయంలో స్థానిక పట్వారీ పొలంలో కూలిపనికి రాలేదని ఐలమ్మపై కమ్యూనిస్టులలో చేరిందని ఆయన దేశ్ ముఖ్ కి ఫిర్యాదు చేశాడు. ఐలమ్మ సాగు చేసిన పొలాన్ని తన పేరున రాయించుకొని ఆ పొలం తనదేనని, ఆ పంట కూడా తనదేనని తన మనుషులను పంపించాడు. సంఘం సహాయంతో వాళ్ళని తిప్పి పంపిన ఐలమ్మ, కోర్టులో కేసు వేసి, అనాడు పేరు మోసిన లాయర్ కొండా లక్ష్మణ్ బాపూజీ సహకారంతో గెలిచిందని , నాడు సంఘంగా పిలిచే, కమ్యూనిస్టులతో చేయికలిపి తన పొలాన్ని దేశ్ ముఖ్ గుండాల నుండి కాపాడుకుందని వారు చేసిన ఆనాటి ఉద్యమమే, తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందని , ఆ తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందని శంకర్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబర్ ఖాన్,బాల్ రాజు గౌడ్, రఘు, కొమ్ము కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ ముదిరాజ్ సామాజికవర్గానికి విస్మరించింది

**ముదిరాజ్ హెచ్ సీయు చైతన్య వేదిక చైర్మన్ శివ కుమార్**

**పటాన్ చెరువిశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ సామాజిక వర్గానికి విస్మరించిందని హెచ్ సీయు ముదిరాజ్ చైతన్య వేదిక చైర్మన్ శివకుమార్ ముదిరాజ్ ఆరోపించారు. పార్టీకి అండగా నిలిచిన ముదిరాజులకు ముఖ్యమంత్రి మొండి చేయి చూపడం సరికాదన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ విద్యార్థుల సంఘం జేఏసీ చేపట్టిన యాత్ర ఆదివారం పటాన్ చెరుకు చేరింది. ముదిరాజ్ సామాజికవర్గానికి టికెట్ల కేటాయింపులో జరుగుతున్న అన్యాయాలపై నియోజకవర్గాల పర్యటనలో భాగంగా బీసీ, ముదిరాజ్ సంఘాల ఆహ్వానం మేరకు ముదిరాజ్ హెచ్.సీ.యు చైతన్య వేదిక చైర్మన్ శివకుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పటాన్ చెరు ముదిరాజ్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ముదిరాజ్ భవన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ 65 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. జనాభా దామాషా ప్రకారం ముదిరాజ్ సామాజిక వర్గానికి కనీసం ఐదు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పటాన్ చెరు నియోజకవర్గం టికెట్ నీలం మధు ముదిరాజ్ కి కేటాయించడంతో పాటు ముదిరాజులకు 5 ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ముదిరాజ్ సామాజిక వర్గం అంత ఏకమై బీఆర్ఎస్ పార్టీని ఓడగొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమేష్ ముదిరాజ్, ప్రేమలత ముదిరాజ్, ముదిరాజ్ సంఘం కన్వీనర్ టప్ప కుమార్ ముదిరాజ్, జలగరి ఎట్టయ్య ముదిరాజ్, దేవరాజ్, బొల్లారం మాజీ సర్పంచ్ మన్నే స్వామి, బొల్లారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మన్నె రాములు, యువ నాయకులు నాగసాని నవీన్ ముదిరాజ్, రవి పాండు, వెంకటేష్, వీర్నాల సత్యనారాయణ, మహేష్ పటేల్, గారెల మల్లేష్, సుంకరబోయిన మహేష్, గోపాల్, మధు, మందుమూల శ్రీనివాస్, సాయి రాజ్, నాగరాజు, టప్ప చిన్న కృష్ణ, వీరేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా
# ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**కాంగ్రెస్ జాతీయ సోషల్ మీడియా ఇంచార్జ్ మను జైన్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ సోషల్ మీడియా ఇంచార్జ్ మను జైన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనా రెడ్డి,శేరిలింగంపల్లి యువ నేత,సోషల్ మీడియా స్టేట్ కో కన్వీనర్ దుర్గం శ్రీహరి గౌడ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మను జైన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తీసుకెళ్లి,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క



కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వివిధ వ్యూహాలను సిద్ధం చేసి తమ వంతు బాధ్యతగా పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని కోరారు.అలాగే సామాజిక,వివిధ మాధ్యమాల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ప్రగతి, విజయాలను విస్తృతంగా ప్రచారం చేసి పార్టీని సామాన్యుడికి చేరువేయాలని ముందుకు సాగాలన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందుకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివసేన రెడ్డి,సోషల్ మీడియా స్టేట్ కో కన్వీనర్ దుర్గం శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మంద సంజీవరెడ్డి
# జన్మదిన వేడుకలు



**రక్తదాన శిబిరం ఏర్పాటు**

**బోడుప్పల్,విశాల భారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో మందా సంజీవరెడ్డి. పుట్టినరోజు సందర్భంగా R కన్వెన్షన్ నందు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఎంఎస్ఆర్ టీం బిఆర్ఎస్ యువ నాయకులు మోతె రాజు కీర్తన్ రెడ్డి. ఉప్పరి విజయ్. మై సగళ్ళ శ్రీకాంత్. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసారు.

# అభివృద్ధి పనులకు సహకారం

**మొదటిపేజీతరువాయి**

నారని కవితాశేఖర్‌గౌడ్‌తో కలిసి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులంతా కలిసి తమ సొంత ఖర్చులతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. కాలనీకి రోడ్డు సౌకర్యం కోసం తక్షణమే రూ.43లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. పురపాలిక పరిధిలోని సమస్యలు తక్షణమే పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి, దాసరి సుధాకర్‌రెడ్డి, గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, కాకుమాను చిన్నయ్య, గుండ్ల రాజిరెడ్డి, రాయబండి వెంకటాచారి, శ్రీకాంతాచారి, పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com







# కాలనీలలో మెరుగైన మౌలిక వసతులు

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **కిష్టారెడ్డిపేట, అమీన్ పూర్ లో పర్యటన**

**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామ పరిధి లోని మైత్రి మేడోస్, మైత్రి విల్లా కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు ఆత్మీయ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కాలనీలలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో సిసి రోడ్లు, అంతర్గత డ్రైనేజీలు, రక్షిత మంచినీరు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పలు గేటెడ్ కమ్యూనిటీలలో మౌలిక వసతులు అభివృద్ధి చేయాల్సిన బిల్డర్లు అసంపూర్తిగా వదిలివేయడం తో మిగిలిన పనులు ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి చేస్తున్నామని తెలిపారు. అనంతరం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ కాలనీలో నూతనంగా నిర్మించిన కాలనీ కమ్యూనిటీ హాల్ ఆయన ప్రారంభించారు.

చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని మండే మార్కెట్ వద్ద గల ఐలమ్మ కాన్స విగ్రహానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, సర్పంచ్ కృష్ణ, ఉప సర్పంచ్ ఫహీం, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గద్దర్ కుటుంబాన్ని పరామర్శించిన దళిత ప్రజా సంఘాలు



**హైదరాబాద్,విశాల భారతి:** ప్రజల్లో చైతన్యం నింపడానికే గద్దర్ మాట పాట ద్వారానే ప్రజలకు దగ్గరయ్యారని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య అన్నారు. దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం అల్వాల్ భూదేవి నగర్ లోని గద్దర్ నివాసంలో దళిత ప్రజా సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గద్దర్ భార్య విమల, కూతురు డాక్టర్ వెన్నెల ను పరామర్శించారు. అనంతరం లాలయ్య మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం కోసం గద్దర్ కాలుకు గజ్జె కట్టి ఆటపాట ద్వారా ఎంతో మందిని ఆకట్టుకొని ఆలోచింప చేశారని కొనియాడారు.ఎంతో మందికి స్పూర్తి నింపారని, ఆయన చూపిన మార్గంలో నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జన్ను నరసయ్య, వల్లందాస్ కుమార్, ఈరెల్లి శ్రీనివాస్, గడ్డం కృష్ణయ్య, మరుపట్ల అంజయ్య, బర్తా పురం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ

మేడ్చల్,విశాలభారతి: శామీర్పేట్ మండలం లోని అలియాబాద్ గ్రామస్తులంతా బోనాల పండుగ నిర్వహించారు. బోనాల పండుగలో గ్రామస్తులంతా బోనం ఎత్తుకొని గ్రామదేవతల ఆలయాలకు తరలి వెళ్లి బోనాలు సమర్పించారు. బోనాల సమర్పణ వల్ల దేవతలు శాంతించి అంటూ వ్యాధులు రాకుండా కాపాడతారని భక్తుల విశ్వాసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఈ బోనాల ను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద నిర్వహించడానికి కంటం కృష్ణారెడ్డి అధ్యక్షత వహించి ముఖ్య అతిథిగా కార్మిక శాఖామంత్రి మల్లారెడ్డి ని ఆహ్వానించి వారికి సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి, తూముకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ వాణి వీరారెడ్డి, మూడు చింతలపల్లి బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, సర్పంచ్ గురుక కుమార్ యాదవ్,రైతుబంధు కన్వీనర్ కంటం కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# రజాకార్ల గుండెల్లో గుబులు పుట్టించిన చాకలి ఐలమ్మ

మేడ్చల్,విశాలభారతి: షామీర్పేట్ మండలం లోని తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ రజాకార్ల గుండెల్లో గుబులు పుట్టించిన ఉద్యమకారుని వీరవనిత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి ఐలమ్మ అని అన్నారు. భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కౌన్సిలర్ లు రాజు యాదవ్, మధుసూదన్ రెడ్డి, భరత్ సింగ్, వేణుగోపాల్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ శ్రీధర్ రెడ్డి, స్వామి దాసు స్థానిక నాయకులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రెడీమిక్స్ ట్యాంకర్ ఢీకొని ఇద్దరు వ్యక్తులకు గాయాలు

- **రెడీమిక్స్ యాజమాన్యంతో మాట్లాడిన ఆనంద్ కృష్ణారెడ్డి**
- **మెరుగైన చికిత్స అందించేందుకు యాజమాన్యం అంగీకారం**



జిన్నారం, విశాల భారతి: రెడీమిక్స్ ట్యాంకర్ ఢీకొని ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే.. ఫస్ట్ ఛాయిస్ రెడీ మిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన టీఎస్ 08 యుజె 4518 నెంబర్ గల రెడీమిక్స్ ట్యాంకర్ ఆదివారం ఉదయం కరుణాకర్, కృష్ణారెడ్డి అనే వ్యక్తులకు ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్వచ్ఛంద సేవకుడు, బొల్లారం బిజెపి అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని రెడీ మిక్స్ యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించి అంగీకరించినట్లు ఆనంద్ కృష్ణారెడ్డి తెలిపారు. డ్రైవర్ సత్యనారాయణ నిర్లక్ష్యంతో ఈ ప్రమాదం జరిగినట్లు ఆయన అన్నారు.

**పుస్తె మెట్టెలు అందజేసిన రాజిరెడ్డి..**

జిన్నారం మండల కేంద్రంలో కొరివైన నర్సింలు కుమార్తె బాషమ్మ వివాహానికి జిన్నారం మండల బిజెపి అధ్యక్షుడు రాజిరెడ్డి ఆదివారం పుస్తెమెట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూడూరు సుధాకర్, పల్నాటి శ్రీనివాస్, లక్ష్మణ్, అశోక్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ

## లోయర్ ట్యాంక్ బండ్ లో ఘనంగా వర్ధంతి వేడుకలు

**ముషీరాబాద్,విశాల భారతి:** తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రజక ధోబి అభివృద్ధి సంస్థ గ్రేటర్ హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం లోయర్ ట్యాంక్ బండ్ లోని చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సభ జరిగింది.ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్, టిటియుసి వ్యవస్థాపక అధ్యక్షులు శోభన్ రెడ్డి, అభివృద్ధి సంస్థ చైర్మన్ రాజు కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ నరసింహ హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రజాస్వామ్య పోరాటాలకు స్ఫూర్తినించాయని కొనియాడారు. పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని చాటిప్పాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి చంద్రమోహన్, కిషన్, శ్రీధర్, సుధాకర్, సుక్కయ్య, శీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ అసెంబ్లీ బిజెపి టికెట్ కోసం సుక్క గణేష్ ముదిరాజ్ దరఖాస్తు..



**తార్నాక,విశాల భారతి:** సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి టికెట్ తనకు కేటాయించాలని మహంకాళి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్ దరఖాస్తు చేసుకున్నారు. ఆదివారం లాలాపేటలోని అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నాంపల్లిలోని బిజెపి స్టేట్ కార్యాలయం వరకు మద్దతుదారులతో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అసెంబ్లీ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ కమిటీ సభ్యులైన రంగారెడ్డి, సుభాష్ చందర్జి దాసరి మల్లేష్, ఆకుల విజయ లను కలిసి బిజెపి పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు దరఖాస్తు పరిశీలించాలని దరఖాస్తును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు నియమ నిబంధనలు క్రమశిక్షణకు కట్టుబడి ఉంటున్నానని ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పిస్తే అందరి సహకారం ప్రోత్సాహంతో సికింద్రాబాద్ నియోజకవర్గంలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రకాష్, ప్రమోద్, బిక్షపతి, అనూష, సరోజ, లక్ష్మి, సుధా, రామకృష్ణ చారి, ఉపేందర్ యాదవ్, శ్రావణ్, కృష్ణమూర్తి, నవీన్, తరుణ్, నేతికారి మహేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.



## సంచార ముస్లింలకు ప్రత్యేక అభివృద్ధి
# పథకాలు రూపొందించాలె

- **కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలి.**
- **ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం డిమాండ్.**

**హైదరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రం లో సంచార ముస్లింల స్థితిగతులపై అధ్యయన కమిటీ ఏర్పాటు చేసి ప్రత్యేక అభివృద్ధి పథకాలను రూపొందించాలని తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అంతేకాకుండా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలని కోరింది. అన్ని రంగాల్లో 12% రిజర్వేషన్లు పెంచి విద్యా ఉద్యోగ చట్టసభల్లో నామినేట్ పదవులో రిజర్వేషన్లు అమలు చేయాలని పేర్కొంది. ఈ మేరకు ఆదివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో సంఘం ఆధ్వర్యంలో సంచార ముస్లింల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, సంఘం అధ్యక్షులు సైదా ఖాన్, మహమ్మద్ షబ్బీర్, షేక్ షేర్ అలీ మాట్లాడుతూ సంచార ముస్లిం లో ఉన్న 12 తెగలను ఓబీసీ జాబితాలో చేర్చి, వృత్తులు కోల్పోయిన సంచార ముస్లింలకు ప్రత్యామ్నాయ ఉపాధి కోసం శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సంచార ముస్లింలకు ప్రత్యేకంగా పదివేల భృతి ఇవ్వాలని, సెంట్ వ్యవసాయ భూమిలేని పేద ముస్లింలకు ఐదు రకాల వ్యవసాయ భూమి ఇచ్చి ఆదుకోవాలని కోరారు. వృత్తి రీత్యా స్థిర నివాసం లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షాదుల్లా, కాశీం పాషా, ఇస్మాయిల్, రసూల్ పాల్గొన్నారు.





# చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శం

**నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరువిశాలభారతి:** చాకలి ఐలమ్మ జీవితం అందరికీ ఆదర్శమని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఐలమ్మ వర్ధంతిని చిట్కుల్ గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆమె కాంస్య విగ్రహానికి నీలం మధు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని చెప్పారు. వీర వనిత ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి చాకలి వెంకటేష్, వార్డు సభ్యులు మురళీ, వెంకటేశ్, రాజ్ కుమార్, నర్సింగ్ యాదవ్, మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, వి. నారాయణ రెడ్డి, సుంకరి యాదయ్య, చాకలి కృష్ణ, సత్తయ్య, ఆంజనేయులు, అర్జున్, బాబు, కిషోర్, రజక సంఘం సభ్యులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**బోనాల జాతరలో పాల్గొన్న నీలం మధు..**

అమీన్ పూర్ మండలం పటేల్ గూడ గ్రామంలో శ్రావణమాసంలో భాగంగా దుర్గమ్మ తల్లి బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. నీలం మధు ముదిరాజ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ కు ఘన స్వాగతం పలికి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ ఎంపీపీ ఈర్ల దేవానంద్, స్థానిక సర్పంచ్ నితిశ శ్రీకాంత్, పటేల్ సుధాకర్, రాము, రాజు గౌడ్, తలారి రాజు, అశోక్, సుధాకర్, సంతోష్, వినోద్, వెంకటయ్య, చందు, వెంకటేష్, కిషోర్, గణేష్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్‌లోని శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమలలో భాగంగా ఆదివారం కూచిపూడి గ్రామం నుండి విచ్చేసిన కూచిపూడి గురువర్యులు చింతా రవి బాలకృష్ణ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆద్యంతం అలరించాయి. అంబపరకు, నర్తన గణపతిం,జానుత శబ్దం, మహిషాసుర మర్దిని, చిదంబరాష్టకం,గరుడగమన రారా,నగుమోము కలవాణి, కదిరి నృసింహుడు, దశావతారాలు,రావణాస్తవం, రామాయణ శబ్దం,కృష్ణం వందే జగద్గురుం, మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. నృత్య రూపకంలో కళాకారులు సుస్మిత, శ్రావ్య, రామలీల, హరిశ్రీ, ధన్యశ్రీ, జాహ్నవి, ప్రజ్ఞా చౌదరి, త్రిషిత, ఆరతి, అనన్య, జస్విత,నందిని చక్కని అభినయంతో ప్రదర్శించిన నృత్య ప్రదర్శన విశేషంగా ఆలోచించాయి.



# ఒకసారి అవకాశం ఇవ్వండి

- **ఎల్లప్పుడూ రుణపడి ఉంటా**
- **శేరిలింగంపల్లి ప్రజలను గుండెల్లో పెట్టి చూసుకుంటా**
- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్.**

**శేరిలింగంపల్లివిశాల భారతి** : శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి మిమ్మల్ని గుండెల్లో పెట్టి చూసుకుంటానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారబోయిన రవికుమార్ యాదవ్ అన్నారు.ఆదివారం కొండాపూర్ మసీద్ బండ లోని తన నివాసం నుండి 500 మంది బిజెపి నాయకులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు,మహిళల కోలాహలంతో భారీ ర్యాలీగా తరలి నాంపల్లిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం రవి కుమార్ యాదవ్ తన దరఖాస్తును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడు మీ అందరికీ రుణపడి ఉంటానని, నియోజకవర్గ ప్రజలను గుండెల్లో పెట్టి చూసుకుంటానన్నారు.

యువకుడ్ని,ఉత్సాహవంతుణ్ణిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో,నియోజకవర్గ ప్రజల కష్టాలు తెలిసినవాణ్ణి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను నామరూపల్లేకుండా చేసి అత్యంత మెజార్టీతో భారతీయ జనతా పార్టీ గెలుపుకు కృషి చేస్తానని,ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈరోజు ఇంత పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,కంటెస్టెంట్ కార్పొరేటర్లు,మహిళా మోర్చా, యువ మోర్చా,దళిత మోర్చా, ఓబీసీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# విప్లవాల ఆస్తివమ్మ చాకలి ఐలమ్మ సాంగ్ ప్రోమో రిలీజ్



ఓయూ,విశాలభారతి: చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో విప్లవాల ఆస్తివమ్మ చాకలి ఐలమ్మ సాంగ్ ప్రోమోను అనేక ఉద్యమాలు పోరాటాలకు వేదిక అయిన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సాక్షిగా చాకలి ఐలమ్మ సంఘం కోఆర్డినేటర్ కొలుకులపల్లి రాధిక చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ ఫౌండర్ చైర్మన్ నాగిళ్ల శంకర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ అస్తిత్వ పోరాటాలకు దిక్సూచి అని అన్నారు. తెలంగాణ సాయుధ సమరంలో చాకలి ఐలమ్మ భూస్వాములు పెత్తందారులు విసునూర్ దేశముఖ్ లపై తిరుగుబాటు జెండా ఎగురవేసిందన్నారు నేటి తరం యువత చాకలి ఐలమ్మ పోరాటాలను పూర్తిగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. అదే విధంగా ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో ఏదైనా ఒక యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని ఐలమ్మ పోరాటం చేసిన జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ జిల్లాగా నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కొత్తపేటలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పగిళ్ల సందీప్,ఉదయ్, చంద్రకాంత్, మల్లేష్, గోవింద్,ఏకాంబరం, వీరన్న,వెంకటేష్,గణేష్ శ్రీనులు పాల్గొన్నారు.





# సర్వ మతాలకు సమ ప్రాధాన్యత

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **కానుకుంటలో చర్చి నిర్మాణానికి 10 లక్షలు, పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి రూ. 5 లక్షల విరాళాలు**

**పటాన్ చెరు(గుమ్మడిదల)విశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గంలో సర్వ మతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలంలోని అన్నారం, కానుకుంట, వీరారెడ్డిపల్లి గ్రామాలలో ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్ సుడిగాలి పర్యటన చేశారు. అన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ షిరిడి సాయిబాబా, సత్యసాయిబాబా దేవాలయాల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం కానుకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న చర్చి మరియు పెద్దమ్మ తల్లి దేవాలయాలను ఆయన పరిశీలించారు. చర్చి నిర్మాణానికి 10లక్షల రూపాయలు, ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. వీరారెడ్డిపల్లి గ్రామంలో జివి ఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో ఐదు లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గంగా జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీకగా నిలిచే పటాన్ చెరు నియోజకవర్గంలో.. దేవాలయాలు, మసీదులు, చర్చిల నిర్మాణానికి సొంత నిధులు కేటాయిస్తున్నామని. ప్రతి ఒక్కరిలో దేవుడిపై భక్తి పెంపొందించేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కులం, మతం మనిషి అభివృద్ధికి ఆటంకం కాకూడదని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్సీ కవిత పూజలు



**పటాన్ చెరు,విశాలభారతి:** సంగారెడ్డి జిల్లా భారతీనగర్ డివిజన్‌లోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో జరుగుతున్న 20వ చాతుర్మాస్యవ్రత దీక్ష మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి సచ్చిదానంద స్వామీజీ, దత్త విజయానంద తీర్థ స్వామీజీని ఆమె దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... లోక కల్యాణం కోసం చాతుర్మాస్య వ్రత దీక్షలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేక పూజలో పాల్గొని గణపతి సచ్చిదానంద స్వామీజీని దర్శించుకోవడం మనసుకు ప్రశాంతత లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీనగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి కృపకు పాత్రులం కావాలి

**ఎన్ఆర్ఐ గోగు వెంకట్ నారాయణరెడ్డి.**

**షాద్ నగర్,విశాలభారతి:**పోచమ్మ తల్లి అమ్మవారి కృపకు అందరం పాత్రులం కావాలని ఎన్ఆర్ఐ గోగు వెంకట్ నారాయణ రెడ్డి అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని నిడుదవెల్లి గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో గోగు వెంకట్ నారాయణ రెడ్డితో పాటు లేమామిడి సర్పంచ్ శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గోగు వెంకట్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామదేవతల కరుణ కటాక్షం ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా సుఖశాంతులతో,ఆయురారోగ్యాలతో సకల సంపదలతో విరజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం తాను ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోగు వెంకట్ నారాయణ రెడ్డిని,సర్పంచ్ శ్రీశైలం గౌడ్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్వతమ్మ వెంకటయ్య, నాయకులు పల్లాటి కృష్ణయ్య, మన్మథరెడ్డి, జంగయ్య, నారాయణ రెడ్డి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# సీఎం సహాయనిధి పేదల వరం

**- ప్రభుత్వ విప్ గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) పేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ. 2.5 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబాలకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అనారోగ్యంకు గురై,ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు. వైద్య చికిత్స కి సహకారం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మిద్దెల మల్లారెడ్డి, కుమార్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన టీపీఆర్



పటాన్ చెరువిశాలభారతి : తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని పురస్కరించుకుని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని మండే మార్కెట్లో గల ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రత్యేక తెలంగాణను సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించాలి



**మహిళా కాంగ్రెస్ నేత కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరువిశాలభారతి:** మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించాలని మహిళా కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ న్యూ ఎంఐజీ ఫేస్II లో మల్లెపాగ సురేందర్ యువసేన టీమ్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషిన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాటా సుధా హాజరై శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల కోసం ఉచిత కుట్టు మిషిన్ శిక్షణ అభినందనీయమన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాట సుధా కోరారు.




# నమ్మి రెండుసార్లు అధికారం ఇస్తే ఏమి ఒరెగబెట్టారు

- **చేయి చేయి కలుపుదాం అధికారపార్టీలను ఇంటికి సాగనంపుదాం.**
- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లిశంకర్.**

**షాద్ నగర్,విశాలభారతి:** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ, రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీలకు రెండు పర్యాయాలు ప్రజలు అవకాశం కల్పించారని నమ్మి రెండుసార్లు అధికారం ఇస్తే ప్రజలకు ఒరెగబెట్టిందేమి లేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లిశంకర్ విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ నియోజకవర్గంలోని నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "తిరగబడదాం తరిమికొడదాం" కార్యక్రమాన్ని పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. గ్రామంలో జరిగిన సభకు వీర్లపల్లి శంకర్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వాన్ని నమ్మి రెండుసార్లు ఓట్లు వేసి గెలిపిస్తే పేదలకు కనీసం డబల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదని, రైతులకు గత పదేళ్లలో రుణమాఫీ చేయకుండా ఎన్నికలకు ముందు ముసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా అన్ని సంక్షేమ పథకాలను మళ్లీ అందించి పేదప్రజలను ఆదుకుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారదాహంతో ఒక సిలిండర్ కూడా కొనలేని దుస్థితిలో పేద మహిళలు ఉన్నారని అన్నారు.

**చౌలపల్లి బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరిక.**

కేశంపేట మండలపరిధిలోని చౌలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోడేటి శ్రీశైలం, వార్డు మెంబర్ శానమోని రాములు, శానమోని దర్శన్, చాకలి మల్లయ్య, వడ్ల శేఖర్, బచ్చలకూర చంద్రయ్య, బైకని కృష్ణయ్య, గోడేటి లక్ష్మయ్య తదితరులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం ఆధ్వర్యంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.ఆయా కార్యక్రమాలలో నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహ, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, నందిగామ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రజినీకాంత్ యాదవ్, అంజియాదవ్, నేరటి రవి, మాజీ ఉపసర్పంచ్ కె.యాదయ్య, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జె.శేఖర్, నీరటి లక్ష్మీనారాయణ ఎక్స్ ఎంపీటీసీ, జి రవీందర్, ఎన్ శివకుమార్, కాట్నం బాలరాజ్, సుదర్శన్, వెంకటరమణ, బాలరాజ్ శ్రీనివాస్, ఖాజ, శ్రీశైలం, రమేష్, అంజయ్య పాల్గొన్నారు.




# దళిత తత్వశాస్త్ర ప్రతిపాదకుడు డాక్టర్ కత్తిపద్మారావు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** దళితుల అభ్యున్నతి జ్యోతిరావు పూలే, డా.బి.ఆర్.అంబేద్కర్ తాత్విక ఆలోచనలతోనే ముడిపడి ఉందని,దాన్ని తెలుగులో జాషువా సాహిత్యంలో తొలిసారిగా ప్రచారం చేశారని, దళిత తాత్విక శాస్త్రాన్ని రూపొందించి ప్రచారం చేసిన గొప్ప ఉద్యమ సాహితీవేత్త డాక్టర్ కత్తి పద్మారావు అని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. సేవ తెలుగు భాష,సాహితీ,సాంస్కృతిక సంస్థ నెల్లూరు, తిరుపతి వారి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా అంతర్జాలం ద్వారా జరుగుతున్న డా.కత్తి పద్మారావు సాహితీ సప్తాహంలో భాగంగా మూడవరోజు ఆదివారం హెచ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి,దళిత సాహిత్య వాదం జాషువా అనే అంశంపై మాట్లాడారు. యూరప్ ను కేంద్రంగా చేసుకొని కారల్ మార్క్స్ పెట్టుబడి దారీ వ్యవస్థ నశించడానికి గతితార్కిక చారిత్రక భౌతికవాదాన్ని ప్రతిపాదించి, ప్రతి సమస్య పరిష్కారాన్నీ ఆర్థికాంశాలతో ముడిపెట్టారనీ,కానీ భారతీయ సమాజాన్ని కులం కేంద్రంగా అర్థం చేసుకోవడానికి పూలే, అంబేద్కర్ ప్రయత్నించి కులనిర్మూలన సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని డా.కత్తి పద్మారావు శాస్త్రీయంగా నిరూపించారని ఆచార్య దార్ల విశ్లేషించారు.దళిత వాదానికి తాత్విక భూమిక, సాహిత్యం, దాన్ని అన్వయించుకొని అధ్యయనం చేయడానికి కత్తి పద్మారావు చేసిన పరిశోధన అసామాన్యమైందని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు, ప్రముఖ విమర్శకులు ఆచార్య కాకాని సుధాకర్ జాషువా సామాజిక తత్వం పై కత్తి పద్మారావు ఆలోచనలను విశదీకరించారు. ప్రముఖ కవి తంగిరాల సోని పద్మారావు భూమిభాష కవిత్వాన్ని విశ్లేషించారు. తొలుత సేవ అధ్యక్షులు కంచర్ల సుబ్బానాయుడు సేవ 365 రోజుల పాటు తెలుగు సాహిత్యంలోని కవులు, రచయితలపై సదస్సులు నిర్వహిస్తున్న సంగతిని వివరించారు. ఈ సమావేశంలో దళిత ఉద్యమకారుడు, సాహితీవేత్త డా.కత్తి పద్మారావు స్వయంగా పాల్గొని ప్రసంగాలను వినడం ఒక విశేషం. ఈ సమావేశంలో సేవ కార్యనిర్వాహకులు శ్రీమతి బోరభారతీదేవి, డా.కొణిదల శోభ ప్రముఖ కవి శిఖాఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



# పదవిపై ఆశతో కాదు .. ఆశయంతో వస్తున్నా

- **షాద్ నగర్ బీజేపీ అభ్యర్థిగా వన్ ఛాన్స్ ప్లీజ్.**
- **దరఖాస్తు చేసుకున్న పల్లెఆనంద్,నర్సింహాయాదవ్.**

**షాద్ నగర్,విశాలభారతి:** షాద్ నగర్ బీజేపీ అభ్యర్థిగా అధిష్టానం ఆశీర్వదించి టికెట్ ఇస్తే నియోజకవర్గంలో బీజేపీని గెలిపించి జెండా పాతేస్తానని బీజేపీ నియోజకవర్గ నాయకుడు పల్లె ఆనంద్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో షాద్ నగర్ నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకవర్గ ప్రజల, పార్టీ నాయకుల, కార్యకర్తల ఆశీర్వాదంతో బీజేపీని గెలిపించి షాద్ నగర్ నియోజకవర్గాన్ని ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేసి, నాకు నియోజకవర్గం పట్ల ఉన్న ప్రేమను నా నియోజకవర్గ ప్రజల మీద ఉన్న అభిమానాన్ని అభివృద్ధి చేసి సత్తా చాటుతానని అన్నారు.అదేవిధంగా బీజేపీ కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు పసుల నర్సింహా యాదవ్ కూడా షాద్ నగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు.ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అవకాశం ఇస్తే రాష్ట్రంలో ఎక్కడైనా శాసనసభ్యునిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని,అధిష్టానం ఆదేశిస్తే షాద్నగర్,సిద్దిపేట,గజ్వేల్,కామారెడ్డి, సిరిసిల్లలో పోటీకి సిద్ధంగా వున్నానన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

చిట్యాల,విశాలభారతి: చాకలి ఐలమ్మ 38 వర్ధంతిని చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. సాయుధ ఉద్యమ సమయంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు ఎనలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొమ్మనపల్లి మల్లేష్ కొమ్మనపల్లి యాదయ్య గోపాల్ శ్రీను యాదయ్య రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు

**షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.**

**షాద్ నగర్,విశాలభారతి:** రాష్ట్రంలో బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని అందుకే అభివృద్ధికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం నియోజకవర్గపరిధిలోని కేశంపేట మండలం చౌలపల్లి ఎంపీటీసీ కోరమోని రాజు, సంతాపూర్ కాంగ్రెస్ నాయకులు ఉప సర్పంచ్ యాలాల యాదయ్య, మాజీ ఎంపీటీసీ బర్కం యాదయ్య, యాలాల నరసింహా తదితర యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికే రోల్ మాడల్ గా మారిందన్నారు. తెలంగాణ తెచ్చిన వ్యక్తిగా రాష్ట్ర ప్రజలకు ఏమి కావాలో ముఖ్యమంత్రి కేసిఆర్ కు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ జగదీశ్వర్ గౌడ్,మాజీ జడ్పీటీసీ పల్లె నర్సింగ్ రావు, కొత్తపేట సర్పంచ్ నవీన్ కుమార్, మండల కోఆప్షన్ సభ్యుడు జమాల్ ఖాన్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, యారం శేఖర్ రెడ్డి, శేఖర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.